ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
03-12-2024
మంగళవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 87 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
జయభేరి


ప్రజాపాలనకు ఏడాది పూర్తయిందని.. తమ ప్రభుత్వంలో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆరోగ్య ఉత్సవాలకు సీఎం శ్రీకారం చుట్టారు. వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. ఆరోగ్య ఉత్సవాలను సోమవారం సీఎం ప్రారంభించారు.



2 లో

# వైద్యారోగ్య ఉత్సవాలు

## 213 నూతన అంబులెన్సులను ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 2:**

ప్రజాపాలనకు ఏడాది పూర్తయిందని.. తమ ప్రభుత్వంలో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆరోగ్య ఉత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. ఆరోగ్య ఉత్సవాలను సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 213 నూతన అంబులెన్సులను ప్రారంభించారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 108 కోసం 136, 102 కోసం77 అంబులెన్స్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. వేలాదిగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేశామని గుర్తుచేశారు. వైద్యాఆరోగ్య శాఖలో 7,750 మందిని నియమించామని చెప్పారు. మరో 6,496 ఖాళీల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వైద్యారోగ్యశాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ సాధ్యమన్నారు. 16 నర్సింగ్ కాలేజ్‌లను ప్రారంభించుకుంటున్నామని చెప్పారు. 28 పారా మెడికల్ కాలేజ్‌లు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8 మెడికల్ కాలేజ్‌లకు జీఓలు ఇచ్చినా.. కనీస మౌలిక సదుపాయాల కల్పనలో చిత్తశుద్ధి చూపించలేదని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.

**50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టాం...**

"ఉద్యోగాల కల్పనలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. మేం అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలోనే.. 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాం. దేశ చరిత్రలోనే ఎక్కడా లేనివిధంగా నియామకాలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి నియామకాలే చేపట్టాం. డీఎస్సీ ద్వారా 55 రోజుల్లో 11 వేలమందికి ఉద్యోగాలు ఇచ్చాం. గ్రూప్1 పరీక్షపై కొందరు అనవసర రాద్ధాంతం చేశారు. పరీక్షలు ఎందుకు వాయిదా వేయలేదంటూ నన్ను తిట్టారు.ప రీక్షలు వాయిదా పడితే నిరుద్యోగుల ఆత్మహత్యలకు దారితీస్తుంది.. పరీక్షలు వద్దంటూ ఓ పార్టీ కృత్రిమ ఉద్యమాన్ని నడిపించింది. గత పదేళ్ల పాటు నిరుద్యోగులకు గ్రూప్1

...మిగతాది 2 లో

# మౌలిక సదుపాయాల పనులకు రెడీ

- రూ.11,467 కోట్లతో అమరావతి పనులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం
- రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు
- డిసెంబర్ నుంచి పనుల్లో పురోగతి...
- హ్యాపీనెస్ట్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్...



2 లో

**జయభేరి, అమరావతి :**

అమరావతి నిర్మాణ పనులు పరుగులు తీయనున్నాయి. ఇప్పటికే అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు రుణానికి కేంద్రం గ్యారంటీ ఇవ్వడంతో నిధుల సమీకరణ అంశం కొలిక్కి వచ్చింది. తాజాగా ఐదేళ్ల క్రితం నిలిచిపోయిన అమరావతి నిర్మాణ పనులకు తిరిగి టెండర్లను ఖరారు చేసేందుకు సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో నిర్ణయించారు. మొత్తం 23 అంశాలకు అథారిటీ ఆమోదం తెలిపింది. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం మూడు ముక్కలాట తో అమరావతిని నిర్వీర్యం చేసిందని మంత్రి నారాయణ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి విషయంలో పలు కమిటీలు వేసి నివేదికల ఆధారంగా ముందుకెళ్తున్నామని తెలిపారు.

డిసెంబర్ నుంచి పనుల్లో పురోగతి...

సీఎం అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో 11,467 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచేందుకు నిర్ణయించామన్నారు... సీడ్ కేపిటల్ లో నిర్మించే 360 కిమీల ట్రంక్ రోడ్లలో 2498 కోట్లతో కొన్ని రోడ్లకు పనులు ప్రారంభానికి ఆమోదం తెలిపింది..వరద నివారణ కు 1585 కోట్లతో పాల వాగు,కొండవీటి వాగు,గ్రావిటీ కెనాల్ తో పాటు రిజర్వాయర్లు నిర్మాణానికి నిర్ణయించాం. గెజిటెడ్,నాన్ గెజిటెడ్,క్లాస్ 4,అల్ ఇండియా సర్వీస్ అధికారుల భవనాలు పనులను 3523 కోట్లతో చేపట్టేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది.



# జగన్ ఆస్తుల కేసులో కొత్త మలుపు

- స్టే ఇవ్వడానికి నిరాకరించిన చీఫ్ జస్టిస్ బెంచ్
- బెయిల్ రద్దుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా
- ప్రశ్నల వర్షం కురిపించిన సుప్రీంకోర్టు

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 2:**

వైసీపీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసు విచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ హైకోర్టులో సోమవారం ఈ కేసులో A2 నిందితుడు ఎంపీ విజయ్ సాయి రెడ్డిపై వేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన నోటీసులపై విచారణ చేసింది. వ్యక్తిగత దుష్ప్రవర్తనపై విజయ్ సాయి రెడ్డి విచారించాలని ఇప్పటికే ఐసీఏఐ నోటీసులు ఇచ్చింది. ఎంపీ విజయ్ సాయి రెడ్డికి ఇచ్చిన నోటీసులు రద్దు చేస్తూ

...మిగతాది 2 లో



# కెసీఆర్ ఇలాకాలో సీఎం రేవంత్ రెడ్డి కోకో కోలా ఫ్యాక్టరీ ప్రారభం

హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్‌సిసిబి) కం పెనీ ప్రారంభం
1000 మందికి ఉపాధి అవకాశాలు.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

3 లో




2 లో



## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్

**ఏక్‌నాథ్ షిండే కుమారుడికి డిప్యూటీ సీఎం!**

మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి సూపర్ విక్టరీ సాధించింది. ఎన్నికలలో భారీ విజయాన్ని సాధించి వారం దాటినా మహారాష్ట్ర కొత్త ప్రభుత్వం ఇంకా ప్రమాణ స్వీకారం చేయలేదు. అయితే దేవేంద్ర ఫడ్నవీస్ డిసెంబరు 5న మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి రంగం సిద్ధమైనట్లు కనిపిస్తోంది. ఆయన పేరు ఖరారైందని బీజేపీ నాయకులు పేర్కొంటున్నారు. మరోవైపు శివసేన నాయకులు ఏక్‌నాథ్ షిండే సీఎం కావాలని కోరుకున్నారు. కానీ బీజేపీ మాత్రం వేరే నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ త్వరలో జరిగే సమావేశంలో ఫడ్నవీస్‌ను శాసనసభా పక్ష నేతగా ఎన్నిక చేసే అవకాశం ఉంది. , 288 అసెంబ్లీ స్థానాల్లో 230 స్థానాలను మహాయుతి గెలుచుకుంది. బీజేపీ 132 స్థానాలు, శివసేన 57, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ) 41 స్థానాల్లో గెలుపొందాయి. డిసెంబర్ 5 సాయంత్రం ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో ప్రధాని మోదీ సమక్షంలో మహాయుతి ప్రభుత్వ ప్రమాణ

...మిగతాది 2 లో

# కేసీఆర్ ఇలాకాలో సీఎం రేవంత్ రెడ్డి
# కోకో కోలా ఫ్యాక్టరీ ప్రారంభం

- హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్‌సిసిబి) కంపెనీ ప్రారంభం
- 1000 మందికి ఉపాధి అవకాశాలు.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

జయభేరి, గజ్వేల్/ ములుగు :

**హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్‌సిసిబి) యొక్క అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీని సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ఐటీ , ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్య మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,బీసీ సంక్షేమం, రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్, అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మాత్యులు కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, హెచ్‌సిసిబి సీఈఓ జువాన్ పాబ్లో రోడ్రిగ్‌జ్‌తో పాటు, కంపెనీకి చెందిన ఇతర సీనియర్ నాయకులు సహా ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు.**



**ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "బండ తిమ్మాపూర్‌లో హెచ్‌సిసిబి పెట్టుబడులు, ప్రపంచ పారిశ్రామిక పెట్టుబడులకు ఆకర్షణ శక్తిగా వెలుగొందుతున్న తెలంగాణ ఖ్యాతిని నొక్కి చెబుతుంది. వ్యాపార వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి మేము కట్టుబడి ఉన్నాము. సమగ్ర విధానం అనుసరిస్తున్న హెచ్‌సిసిబిని మేము అభినందిస్తున్నాము. ఇది ఉద్యోగాలను తెస్తుంది, కమ్యూనిటీలను ఉద్ధరిస్తుంది. ఈ ప్రాంతం అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది" అని అన్నారు.**

మొత్తం రూ. 2,091 కోట్ల (యుఎస్ 251 మిలియన్ డాలర్లు) పెట్టుబడి లో భాగమైన 49 ఎకరాల ఫ్యాక్టరీ.దీంతో తెలంగాణలో మొత్తం 3, 798 కోట్ల రూపాయలు (యుఎస్ 455.5 మిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టడంతో పాటుగా 1000 మందికి ఉపాధి అవకాశాలను హెచ్‌సిసిబి కల్పించింది. భారతదేశంలోని ప్రముఖ ఎఫ్‌ఎంసిజి కంపెనీలలో ఒకటైన హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్‌సిసిబి) కి ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రారంభోత్సవానికి, 49 ఎకరాల్లో నిర్మించబడిన ఈ కర్మాగారం మొత్తం రూ. 2,091 కోట్ల (యుఎస్ 251 మిలియన్ డాలర్లు) పెట్టుబడిని కలిగి ఉంది, ఇందులో రూ. 1,409 కోట్లు (యుఎస్ 170 మిలియన్ డాలర్లు) ప్రస్తుత దేశం కోసం ఇప్పటికే ఉపయోగించబడింది. ఈ సదుపాయం 7 అధునాతన ఉత్పత్తి మార్గాలను నిర్వహిస్తుంది, 410 మంది వ్యక్తులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధిని కల్పించడానికి సిద్ధంగా ఉంది.సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ఇప్పటికే ఉన్న కర్మాగారానికి అనుబంధంగా తెలంగాణలో హెచ్‌సిసిబి కి ఇది రెండవ ఫ్యాక్టరీ. ఈ రెండూ కలిసి , రూ. 3,798 కోట్ల (యుఎస్ 455.5 మిలియన్ డాలర్లు) సంయుక్త పెట్టుబడితో మరియు 1,000 మందికి పైగా వ్యక్తులకు ఉపాధితో తెలంగాణలో హెచ్‌సిసిబి యొక్క గణనీయమైన, పెరుగుతున్న ఉనికిని నొక్కిచెబుతున్నాయి. హెచ్‌సిసిబి రాష్ట్రంలో దాదాపు 1,80,000 మంది రిటైలర్ల యొక్క బలమైన నెట్‌వర్క్‌ను కలిగి ఉంది, ఆర్థిక వృద్ధికి కీలకమైన డ్రైవర్‌గా దాని పాత్రను మరింత పటిష్టం చేస్తుంది.బండ తిమ్మాపూర్‌లోని కొత్త ఫ్యాక్టరీ అధునాతన సాంకేతికతలు, పర్యావరణ స్పృహతో కూడిన పద్ధతులను ఏకీకృతం చేయడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించే ఆటోమేటెడ్ సిస్టమ్‌ల నుండి పునరుత్పాదక శక్తి కార్యక్రమాల వరకు, ఇది దాని పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి ప్రాధాన్యతనిస్తుంది. పర్యావరణ అనుకూలమైన శీతలీకరణ వ్యవస్థలు, నీటి పునర్వినియోగ పద్ధతులు, క్లీనర్ ఎనర్జీ సొల్యూషన్‌లతో సహా అదనపు చర్యలు, బాధ్యతాయుతంగా నిర్వహించడంలో హెచ్‌సిసిబి యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ కర్మాగారం వ్యాపార వృద్ధిని సంఘం, పర్యావరణ శ్రేయస్సుతో సమలేఖనం చేయడానికి హెచ్‌సిసిబి యొక్క ప్రయత్నాలలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది, ఇది ప్రాంతం యొక్క పురోగతికి సానుకూలంగా దోహదపడుతుంది.

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. "బండ తిమ్మాపూర్‌లో హెచ్‌సిసిబి పెట్టుబడులు పారిశ్రామిక వృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ కలిసి ఎలా సాగుతాయి అనేదానికి ఒక ప్రధాన ఉదాహరణగా నిలుస్తాయి. ఈ అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీ తెలంగాణ పారిశ్రామిక ప్రకృతి దృశ్యానికి ప్రధాన జోడింపుగా నిలుస్తుంది. ఈ ప్రాంతం కోసం పర్యావరణ అనుకూల వృద్ధి, సంపదకు తోడ్పడనుంది" అని అన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. "బండ తిమ్మాపూర్‌లోని హెచ్‌సిసిబి గ్రీన్‌ఫీల్డ్ సదుపాయం పారిశ్రామిక పురోగతి మరియు సమాజ అభివృద్ధికి మధ్య ఉన్న సమన్వయానికి ఉదాహరణగా నిలుస్తుంది. నైపుణ్యం కలిగిన ఉపాధిని సృష్టించడం మరియు యువత, మహిళలు మరియు గ్రామీణ వర్గాలకు సాధికారత కల్పించే కార్యక్రమాలతో ఏకీకృతం చేయడం ద్వారా, ఈ పెట్టుబడి పర్యావరణ అనుకూల మరియు సమ్మిళిత వృద్ధికి కేంద్రంగా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుంది" అని అన్నారు.

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. "పర్యావరణ అనుకూల పారిశ్రామిక వృద్ధికి ఇది గొప్ప ఉదాహరణ. పునరుత్పాదక ఇంధనం మరియు నీటి పునర్వినియోగం వంటి పర్యావరణ అనుకూల సాంకేతికతలను ఏకీకృతం చేయడం ద్వారా, ఈ ఫ్యాక్టరీ తెలంగాణలో పర్యావరణ బాధ్యత కలిగిన తయారీకి ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది" అని అన్నారు. హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ సీఈఓ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ పెట్టుబడుల గురించి మాట్లాడుతూ.. "హెచ్‌సిసిబి వృద్ధి ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు మరియు తెలంగాణ పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. ఈ అత్యాధునిక ఫ్యాక్టరీ అధునాతన తయారీ, పర్యావరణ అనుకూల సాంకేతికతను మిళితం చేసింది. దీనిని మన పరిశ్రమలో ఒక బెంచ్‌మార్క్‌గా నిలువుతుంది. ఈ ప్రభుత్వం ప్రత్యేకించి ముఖ్యమంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేకంగా చొరవ తీసుకుని ట్యాపింగ్ పాయింట్ కనెక్షన్, మిషన్ భగీరథ ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపరితల నీటి పైప్‌లైన్‌ను పూర్తి చేయటం మరియు మా ఫ్యాక్టరీ కార్యకలాపాలకు విద్యుత్ లభ్యత కోసం త్వరిత అనుమతిని అందించడం చేశారు. అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ, ఈ నూతన గ్రీన్ ఫీల్డ్ ఫ్యాక్టరీలో మా ఉత్పత్తిని ప్రారంభించటానికి అవి తోడ్పడ్డాయి" అని అన్నారు. తెలంగాణలో అనేక రకాల సామాజిక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పరివర్తనాత్మక మార్పును హెచ్‌సిసిబి కొనసాగిస్తుంది, ఈ ప్రాంతానికి శాశ్వతమైన, దీర్ఘకాలిక ప్రయోజనాలను సృష్టిస్తుంది. సంస్థ యొక్క కార్యక్రమాలు 1,73,000 మంది లబ్ధిదారులపై ప్రభావం చూపాయి, వీటిలో యువతకు సేల్స్, మార్కెటింగ్ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం, డిజిటల్, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాల ద్వారా మహిళలకు సాధికారత కల్పించటం వంటివి ఉన్నాయి. హెచ్‌సిసిబి పలు పాఠశాలల్లో వాటర్ ఏటిఎం లు మరియు స్మార్ట్ బోర్డ్‌లను ఏర్పాటు చేయడంతో స్వచ్ఛమైన నీరు, విద్యకు అవకాశాలను మెరుగుపరిచింది. అదనంగా, పర్యావరణ అనుకూల వ్యవసాయం, పారిశుద్ధ్యం, ఆరోగ్యంలో సంస్థ యొక్క ప్రయత్నాలు వేలాది స్థానిక కుటుంబాలకు గణనీయంగా ప్రయోజనం చేకూర్చాయి. హెచ్‌సిసిబి వ్యూహాత్మక భాగస్వామ్యాలను సైతం ఏర్పాటు చేసింది. వీటిలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) భాగస్వామ్యంతో క్యాంపస్ టు కార్పొరేట్ ప్రోగ్రామ్ కింద 10,000 మంది కళాశాల విద్యార్థులకు ఉద్యోగ సన్నద్ధతలో శిక్షణ ఇవ్వనుంది. వీరిలో గ్రామీణ ప్రాంతాల నుంచి 70% కు పైగా ఉండనున్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వంతో ఎమ్ఒయు కుదుర్చుకుని నీటి నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ మరియు నైపుణ్యాన్ని పెంపొందించడంలో దీర్ఘకాలిక కార్యక్రమాలు సైతం హెచ్‌సిసిబి నిర్వహిస్తుంది. ఈ సమగ్ర ప్రయత్నాల ద్వారా, తెలంగాణ అంతటా ఉన్న కమ్యూనిటీలకు శాశ్వత సానుకూల ప్రభావాన్ని నిర్ధారిస్తూ, ఈ ప్రాంతం యొక్క స్థిరమైన వృద్ధికి హెచ్‌సిసిబి దోహదపడుతోంది.






# మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ సాధించి తీరుతాం



- కుంద భానుచందర్

జయభేరి, మేడ్చల్ :

నిజమైన అంబేద్కర్ వాదులు మాదిగల మాలల ఐక్యతను పెంచడానికి దోహదపడాలని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎమ్మార్పిఎస్ సీనియరు నాయకులు కుండ భానుచందర్ అన్నారు. సోమవారం కుండ భానుచందర్ మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కొంతమంది స్వార్థపరులు వర్గీకరణను అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. నిజమైన అంబేద్కర్ వాదులు సామాజిక న్యాయమైన ఎస్సి వర్గీకరణకు మద్దతు తెలిపి రాజ్యాధికార ప్రయాణంలో కలిసి ప్రయాణించాలని భానుచందర్ సూచించారు. మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల నుండి న్యాయమైన పోరాటం చేస్తూ సుప్రీంకోర్టు ద్వారా తీర్పు తీసుకురావడంతో కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, రాజకీయ నాయకుల స్వార్థం కోసం, పదవుల కోసం, కృష్ణ మాదిగ ను విమర్శిస్తున్నారే తప్ప వారికి వారి జాతి మీద ప్రేమ ఏమాత్రం లేదని భానుచందర్ విమర్శించారు. ఎన్ని శక్తులు అడ్డొచ్చినా ఎన్ని కుతంత్రాలు చేసిన మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తప్పకుండా ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతామని కూడ కుండ భానుచందర్ ధీమా వ్యక్తం చేశారు. ఇకనైనా స్వార్థాన్ని వీడి అన్నదమ్ముల కలిసి వర్గీకరణ ఫలాలను ఉప కులాలకు అందించేలా కృషి చేయాలని కోరారు.

# సర్వం కోల్పోయిన.. మాకు న్యాయం చేయండి

- ప్రజావాణిలో ముంపు గ్రామస్తుల దరఖాస్తులు
- కొంత సమయం ఇవ్వండి న్యాయం చేస్తాం
- అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ సిద్దిపేట

జయభేరి, సిద్దిపేట్, డిసెంబర్ 02 :



కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామమైన మామిడాల గ్రామస్తులు సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ కు వినతి పత్రం అందించారు.. కొండ పోచమ్మ సాగర్ ముంపు గ్రామమైన మామిడి గ్రామస్తులు తమకు పరిహారం కింద ప్యాకేజీలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు రాలేదని సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ కు వినతి పత్రం అందజేశారు. వారు అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో మాట్లాడుతూ మాకు ఏడు సంవత్సరాలు నుండి రేపు మాపు అని టైం పాస్ చేస్తున్నారని , న్యాయంగా మాకు రావాల్సిన పరిహారాన్ని మాకు అందించాలని అడిషనల్ కలెక్టర్ ను కోరారు. ఇప్పటికీ చాలాసార్లు ఏడు సంవత్సరాల నుండి ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి మేము అలసిపోయామని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మా యందు కనికరపడి మాకు పరిహారం ఇప్పించాలని వారు అన్నారు. నెల రోజుల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం పూర్తి జరిగిన కలెక్టర్ కలవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేము పుట్టిన స్థలం పాటలు సంపాదించిన స్థలాన్ని కోల్పోయిన న్యాయం చేయరా అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అనర్హులైన చాలామందికి ప్యాకేజీలు ఇల్లులు ఇచ్చారని అర్హులమైన మాకు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదని గ్రామంలోని పెద్ద మనుషులు వారికి సంబంధించిన వారికి మాత్రమే పరిహారం ఇప్పించారని వారు అన్నారు. న్యాయబద్ధంగా మేము పోరాడుతున్నామని మాకు కచ్చితంగా మాకు రావాల్సిన పరిహారం ప్యాకేజీలు ప్రభుత్వం అందించాలని వేడుకున్నారు. గ్రామం కాళీ చేసే సమయంలో అధికారుల మాటలు విని మేము కాళీ చేశామని అయినా కూడా మమ్మల్ని ఇప్పుడు గుర్తించడం లేదని వారు అన్నారు .గ్రామంలోని పెద్దమనుషులు మాకు న్యాయం చేయకుండా మమ్మల్ని కొండపోచమ్మ సాగర్లో ముంచారని బాధితులు వాపోయారు ఇప్పటికైనా మాకు న్యాయబద్ధంగా ప్యాకేజీలు ఇప్పించాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ అమీదుతో తో గోడు వెళ్లబుచ్చుకున్నారు.

**ఈ సమస్యలను పరిష్కరిస్తాం..**
**మమ్మల్ని నమ్మండి.. మేము అధికారులము**
**జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్**

మీకు న్యాయంగా రావలసిన ప్యాకేజీలు ఇప్పిస్తామని ఈ విషయమై కలెక్టర్ తో మాట్లాడుతానని అన్నారు. మీ బాధలు మాకు తెలుసు అని గ్రామంలో ఉంటున్న ప్రతి ఒక్కరికి న్యాయంగా రావలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పరిహారం ఇప్పిస్తామని అడిషనల్ కలెక్టర్ అన్నారు.



# ముఖ్యమంత్రిని కలిసిన అనిల్ రెడ్డి

జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 02 :

సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్ లో HCCB కోకా కోలా ఫ్యాక్టరీని ప్రారంభించడానికి విచ్చేసిన గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హెలిప్యాడ్ దగ్గర అనిల్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కప్పర భానుప్రకాశరావు, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం

- ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



జయభేరి, గజ్వేల్, డిసెంబర్02 :

రాయపోల్ మండల్ టెంకంపేట గ్రామానికి చెందిన రమేష్ కు రూ. 19,500 ఐదు వందల రూపాయలు, ములుగు మండల్ సింగన్నగూడ గ్రామానికి చెందిన రాములుకు రూ. 33,000 వేల రూపాయలు సీఎం సహాయ నిధి నుండి చెక్కు మంజూరు అయింది. సోమవారం ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల డాక్టర్ వంటేరి యాదవ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెంకంపేట మాజీ సర్పంచ్ తిరుపతి నర్సింలు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోటేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బూత్ అధ్యక్షులు ఎన్నిక



జయభేరి, జగదేవ్పూర్, డిసెంబర్ 02 :

జగదేవ్పూర్ మండలం మునిగడప గ్రామంలో 289,290, 291 బూతులలో. బూత్ అధ్యక్షులుగా నర్ర బాలయ్య, మూచపాటి సురేందర్, లింగాల కిషన్ ను ఎంపిక చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు ఎరుపుల వెంకటరమణ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల రాములు, మండలాధ్యక్షుడు దాసరి ఐలయ్య, జిల్లా యువమోర్చా నాయకుడు గుర్రం శ్రీధర్, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంద శాతం రుణమాఫీ ఎక్కడ అయిందో చెప్పండి

- సీపీఐ మాజీ రాష్ట్ర సమితి సభ్యులు దయానంద రెడ్డి



జయభేరి, జగదేవపూర్, డిసెంబర్ 02:

వంద శాతం రుణమాఫీ చేశామని చెప్పడం సరికాదని సిపిఐ మాజీ రాష్ట్ర సమితి సభ్యులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దయానంద రెడ్డి అన్నారు. మండలంలోని తిగుల్ గ్రామ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా సుమారు 45 లక్షల మంది రైతులు రుణాలు తీసుకుంటే అందులో 25 లక్షల మంది రైతులకు మాఫీ చేసి మొత్తం రుణమాఫీ చేసినట్లు ప్రకటన చేయడం రైతులను నిరాశకు గురి చేసిందని, ప్రతి కుటుంబానికి రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని రెండు లక్షల కన్నా ఎక్కువ బాకీ ఉన్న రైతులకు బ్యాంకులలో చెల్లించాలని అట్టి రైతులకు మాఫీ చేస్తామని అనేక సమావేశాల్లో మంత్రులు మాట్లాడినట్లు గుర్తు చేశారు. అనేకమంది రైతులు బ్యాంకులలో 2 లక్షల పైన ఉన్న బాకీని అప్పులు చేసి బ్యాంకులలో ఆ రైతులకు ఒక్కరికి కూడా మాఫీ కాలేదని అన్నారు. సీఎం చేసిన ప్రకటన చాలా బాధాకరంగా ఉందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేనిది వాస్తవమే అయినప్పటికీ కొంత సమయం తీసుకుని అందరికీ మాఫీ చేయవలసిన అవసరం ఉందని అన్నారు. బాధ్యతగల ముఖ్యమంత్రి ఇలా మాట్లాడడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఇప్పటికైనా పునరాలోచించి అందరికీ రుణమాఫీ అయ్యేటట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి శివలింగు కృష్ణ, మండల కార్యదర్శి తొందూరు నర్సింహా రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి బెల్దే బిక్షపతి, నియోజకవర్గ నాయకుడు స్వర్గం రాజేశం,మండల నాయకులు తొందూరు మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డుప్రమాదం..

- ఆర్టీసీ బస్సును వెనక నుండి ఢీకొట్టిన లారీ

జయభేరి, నారాయణపేట:

నారాయణపేట జిల్లాలోని కర్ణాటక సరిహద్దులోని కృష్ణానది వంతెనపై.. రాయచూర్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఒక లారీ వెనక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక ప్రయాణికుడుఏ బస్సులో నుంచి ఎగిరి బస్సు కిందపడి మృతి చెందాడు. పలువురికి గాయాలు అయ్యాయి. మృతుడు మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం టంకర గ్రామానికి చెందిన కఠికే సురేష్గా గుర్తించారు.



## పార్క్ అభివృద్ధికి కృషి చేయాలి

✍ జయభేరి, మేడ్చల్ :

పార్క్ సుందరికరణ కోసం నిధులు కేటాయించాలని కోరుతూ గుండ్లపోచంపల్లి 4వ వార్డు కౌన్సిలర్ అమరం సరస్వతీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కు పలువురు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ 4వ వార్డులోని ఏజీ కాలనీలో పార్కు అభివృద్ధి కోసం ఎంపీ నిధుల నుండి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్, ఏజీ కాలనీ అధ్యక్షుడు మహేష్, సుభాష్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, అంబటి, శ్రీనివాస్, అమర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలను పండుగలా నిర్వహించాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



✍ జయభేరి, పరకాల, డిసెంబర్ 02:

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలనప్రజా విజయోత్సవాలను" పండుగ వాతావరణం కల్పించేలా నిర్వహించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఫ్లెక్సీ ల రూపంలో గ్రామాలలో ఏర్పాటు చేయాలని, ర్యాలీలు నిర్వహించాలని కార్యకర్తలను సూచించారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్, బీజేపీ నాయకుల విమర్శలను తిప్పి కొట్టాలని సూచించారు.

## చిరు వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే రేవూరి



✍ జయభేరి, పరకాల, డిసెంబర్ 02:

పరకాల పట్టణంలో వ్యాపారాలు చేసుకొంటున్న చిరు వ్యాపారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పండ్లు, కూరగాయల వ్యాపారస్తులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు సమావేశాన్ని నిర్వహించారు. పలు సమస్యలను చిరు వ్యాపారస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మార్కెట్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మిగిలిపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ప్రతి ఒక్కరు లైసెన్స్ తో వ్యాపారం చేయాలని, రోడ్ల పై వ్యాపారం చేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా, నిబంధనలను ప్రకారం వ్యాపారం చేయాలని తెలిపారు. మార్కెట్ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ వినియోగదారులకు అందుబాటులో ఉందని, మరొక ప్రదేశానికి తరలించరాదని ఎమ్మెల్యేని వ్యాపారస్తులు కోరారు.

## స్టేట్ బాక్సింగ్ పోటీలు ప్రారంభం

- కుడా ఛైర్మన్ ఇనుగాల



✍ జయభేరి, హన్మకొండ, డిసెంబర్ 2:

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 17 బాలికల స్టేట్ మీట్ బాక్సింగ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సాగే 68వ బాలికల బాక్సింగ్ పోటీలను హనుమకొండ లోని జే.ఎన్.ఎస్. లోని బాక్సింగ్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని పోటీలను ప్రారంభించిన వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ మాట్లాడుతూ క్రీడాకారిణులు స్పూర్తిగా తీసుకొని ఏకలవ్యుడి వారసులుగా తమ ప్రతిభతో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని, మీలో ప్రత్యేక ప్రతిభ ఉన్నందునే ఈ స్థాయికి వచ్చారంటూ వారిలో ఆత్మవిశ్వాసం నింపారు. క్రీడల్లో రాణిస్తే ఉన్నత లక్ష్యాల చేరువకు పునాదులుగా మారుతాయన్నారు. ఆత్మస్థైర్యం, దృఢనిశ్చయం, క్రమశిక్షణ ఉంటే ఏ రంగంలో నైనా గెలుపు సాధించవచ్చని అన్నారు. నిత్యం ప్రాక్టీస్ ఉండాలన్నారు. విద్యార్థుల్లో వ్యక్తిత్వం వికసించాలన్నా గెలుపోటములను స్వీకరించాలన్నా ఆ బాధ్యత కోచ్ లపైనే ఉందని అన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డికి ఆత్మీయ సన్మానం

- తెలంగాణ అంటే అందరికి గుర్తుకు వచ్చే పేరు కేసీఆర్
- బీఆర్ఎస్ అంటే అందరికి గుర్తుకొచ్చే పేరు కేసీఆర్
- తెలంగాణ భవన్ అంటే అందరికి గుర్తుకొచ్చే పేరు శ్రీనివాస్ రెడ్డి
- జలదృశ్యం టు తెలంగాణ భవన్

✍ జయభేరి, హైదరాబాద్ :



కేసీఆర్ పార్టీ పెట్టిన మూడవ రోజు శ్రీనివాస్ రెడ్డి, అయిన సోదరుడు రాంమోహన్ రెడ్డి వచ్చారు. పార్టీ పెట్టిన మూడవ రోజు నుంచి ఇప్పటి వరకు ఆయన ఎంతో సేవ చేసారు. 25 ఏండ్ల నుంచి చూస్తున్నాను అయనలో ఎప్పుడు కోపం చూడలేదు. 1969 లో వెటర్నరీ కాలేజీ అధ్యక్షుడు గా పని చేసారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని బలంగా ఆయనలో ఉంది కాబట్టి బీఆర్ఎస్ లో పని చేసారు. కేసీఆర్ చెప్పింది తు. చ తప్పక అమలు పర్చారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం కోసం కేసీఆర్ ఎంతో కష్టపడ్డారు, ఆ కష్టాన్ని కళ్లారా శ్రీనివాస్ రెడ్డి చూసారు. కేసీఆర్ పోరాటాన్ని, త్యాగాన్ని, విజయాలను, కామన్ మినిమం ప్రోగ్రాములో పెట్టడం, ఇలా ఎన్నో విషయాలను ఆయన చూసారు. 2001 పార్టీ పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు అనుభవాలతో ఒక పుస్తకం రాయలని కోరుకుంటున్నాం.

పుస్తకాన్ని ఇక్కడ ఆవిష్కరిద్దామా, అమెరికాలో ఆవిష్కరిద్దామా అనేది నిర్ణయించుకుందాం. లోకల్ బాడీ ఎలక్షన్స్ అప్పుడు శ్రీనివాస్ రెడ్డి తయారు చేసిన బి ఫామ్ ల మీద కెసిఆర్ సంతకం పెట్టే వారు. శ్రీనివాస్ రెడ్డి వెళ్లిపోతుంటే కేసీఆర్ చాలా బాధపడ్డారు. కేసీఆర్ సన్మానం చేయమని చెప్పారు.

ఇది శ్రీనివాస్ రెడ్డికి సన్మానం కాదు పార్టీ కార్యకర్తలు అందరికి సన్మానం. శ్రీనివాస్ రెడ్డి ఖచ్చితంగా పుస్తకం రాయాలి. రావుల చంద్రశేఖర్ రెడ్డి భవన్ కి దొరకడం అదృష్టంగా భావిస్తున్నాం.

కరోనా టైంలో కూడా ప్రతి రోజు తెలంగాణ భవన్ కి వచ్చారు. పార్టీ పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు జనరల్ సెక్రటరీగా ఉన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ వచ్చాక గురుకులాలు నిర్వీర్యం

- గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి ఇంచార్జి వంటెరు ప్రతాప్ రెడ్డి

✍ జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 02 :



కాంగ్రెస్ సర్కార్ వచ్చాక గురుకులాలు నిర్వీర్యం అయ్యే దిశగా పాఠశాలలు ఉన్నాయని గజ్వేల్ నియోజకవర్గంలోని ఎంజెపి, మైనారిటీ, కేజీబీవీ, హాస్టల్లోను సందర్శించిన మాజీ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురాములు, జింకాల పర్వతాలు, జంగిడి కమలాకర్..బిఆర్ఎస్వి గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని పలు హాస్టల్లోను రాష్ట్ర బిఆర్ఎస్వి నాయకులు స్థానిక నేతలతో కలిసి హాస్టల్ సందర్శించారు..విద్యార్థులతో అడగగా సరైన వసతులు లేవని, భోజనం ఉడకడం లేదని, స్నానానికి నీళ్లు సరిపోవడంలేదని తెలిపారు..విద్యార్థుల బాధలను విని ఆవేదన వ్యక్తం చేసిన నేతలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలం అవుతున్న విద్యావ్యవస్థను గాలికిదిలేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు.హాస్టల్లో ఉండేటువంటి విద్యార్థులకు సరైన భోజనాన్ని అందించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు..చలికాలం వచ్చిన ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు బెడ్ షీట్లు అందించకుండా, ఇబ్బంది గురి చేయడం చాలా బాధాకరమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారు అన్నారు..విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుండి యూనిఫామ్స్, షూస్, ఇవ్వకుండా, కానీసం కాస్మెటిక్ చార్జీలను అందించక నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారు.. పేద విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించి, నాణ్యతలేని ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తూ ఎంతోమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో హాస్పిటల్ పాలు అయ్యేలా చేస్తున్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 1000 పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రులు పాలవగా, 45 మంది విద్యార్థులు మరణించడం బాధాకరమని తెలిపారు..ముఖ్యమంత్రిగా విద్యా శాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గారు కనీసం విద్యా వ్యవస్థ పైన సమీక్షించకపోవడం దురదృష్టకరమని వాపోయారు. కెసిఆర్ గురుకులాలను అభివృద్ధి చేసి సకల సదుపాయాలను కల్పించి విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దారని, రేవంత్ రెడ్డి సర్కారులు గురుకులాలు అధ్వానంగా తయారయ్యి విద్యార్థుల మరణాలకు దారి తీస్తున్నాయని దుయ్యబట్టారు.తల్లిదండ్రులు ఆర్థిక పరిస్థితి బాగలేక తమ విద్యార్థుల భవిష్యత్తుకై ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య రెసిడెన్షియల్ స్కూళ్లలో దొరుకుతుందని ఎన్నో ఆశలతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. అయితే గత పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో తల్లి తండ్రుల నమ్మకాన్ని పోగొట్టే విధంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో పరిస్థితులు దిగజారాయని అన్నారు.

రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని వరసగా జరుగుతున్న ఘటనలు చెబుతున్నాయని అన్నారు. దాదాపు ఇప్పటి వరకు 600 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ ఫాయిజనింగ్ బారిన పడ్డారు, పాములు, ఎలుకల కాట్ల ఘటనలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు.ఇప్పటి వరకు రెసిడెన్షియల్ విద్యార్థుల మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలే అని అనడంలో ఎలాంటి తప్పులేదన్నారు.

ఈ మరణాలపై ప్రభుత్వంలో ఏ స్థాయిలోనూ సమీక్షలు జరగడం లేదన్నారు.కేసీఆర్ హయాంలో 1023 ప్రభుత్వ గురుకులాలు ఏర్పాటు అయ్యాయని ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి లక్షా 20 వేల రూపాయలు కేసీఆర్ వెచ్చించారని గుర్తు చేశారు.కేసీఆర్ హయాంలో రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన విద్యార్థులు అత్యున్నత సంస్థల్లో అడ్మిషన్లు పొందారు. డాక్టర్లు ఇంజినీర్లు పైలట్లు, ఐఏఎస్, ఐపీఎస్ లు అయ్యారు. ఎవరెస్టుతో పాటు ప్రపంచ పేరు ప్రఖ్యాతులు ఉన్న పర్వత శిఖరాలను అధిరోహించిన విషయాన్ని స్పష్టం చేశారు.కేసీఆర్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఎవరెస్టు స్థాయికి పెంచితే.. రేవంత్ రెడ్డి రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎలుకలు విద్యార్థులను కరిచే స్థాయికి రేవంత్ ప్రభుత్వం తీసుకుపోయిందని అన్నారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు శంఖుస్థాపనలు చేశారు. వాటిని కట్టేదాకా ఉన్న రెసిడెన్షియల్ స్కూళ్లను గాలికి వదిలేయడం మీ విధానమా అని ప్రశ్నించారు.ప్రభుత్వం ప్రతి విద్యార్థిపై పెట్టే పెట్టుబడి రాష్ట్ర భవిష్యత్తుపై పెట్టే పెట్టుబడిగా ఈ ప్రభుత్వం భావించాలని, గురుకులాలను నడపడం గురుతర భాధ్యతగా భావించాలే తప్ప గుడ్డెద్దు చేలో పడ్డట్టు వ్యవహరించొద్దని హితవుపలికారు.ఇక్కనైన ఇప్పుడు ఉన్న ప్రభుత్వం భేషజాలకు పోకుండా రెసిడెన్షియల్ స్కూల్లకు ఉన్న పేరును పాడు చేయొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండపాక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, టౌన్ ప్రెసిడెంట్ నవాజ్ మీరా,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, విద్యార్థీ నాయకులు బండి శ్రీకాంత్, ప్రవీణ్, నవాజ్, పంగా మోహన్ బాబు ,ఆకుల సతీష్, నిజామోద్దీన్, మిట్టు, రాము,సాయి తేజా, బీరప్ప యాదవ్, రాజు , షాదుల్, సాయి మహేష్, బాస్కర్, కనకరాజు యాదవ్, బాను, తదితరులు పాల్గొన్నారు.



## అందని ద్రాక్షగా మారిన దళిత కాలనీ సి సి రోడ్లు

- సిపిఎం నాయకులు బొచ్చు కళ్యాణ్

✍ జయభేరి, పరకాల, డిసెంబర్ 02:

పరకాల మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డ్ లో సి సి రోడ్ల పరిస్థితి అందని ద్రాక్ష అయిందని సి పి ఎం నాయకులు బొచ్చు కళ్యాణ్ అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని రెండో వార్డు లో సిపిఎం నాయకులు పర్యటన చేయడం జరిగింది సిపిఎం పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రెండో వార్డ్ లో రోడ్డు కోసం కంకర పోయడం జరిగింది. కంకర మాత్రమే పోశారు కానీ రోడ్డు వేయడం మరిచారు. దానిని వారు పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అభివృద్ధిలో ముందుకు వెళ్తామని కొండంత ఆశతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఇప్పటివరకు ప్రజాప్రతినిధులు కాలనీకి వచ్చి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకోలేదన్నారు. రోడ్డు మీదనే చెట్లు మొలవడం వల్ల కాలనీవాసులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంవత్సరం గడుస్తున్న రోడ్డు లేక కాలనీవాసులు చిన్నపిల్లలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి రెండో వార్డు పర్యటించి రోడ్డు, డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించాలన్నారు. అదేవిధంగా పరకాల పట్టణంలో ఎవరైతే ఇండ్లు లేక ఉన్నారో వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, కొగిల సాయి తేజ బొచ్చు కిరణ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా మూడవ మహాసభ డిమాండ్

✍ జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 02 :



సిద్దిపేట జిల్లాలోని ప్రాజెక్టుల నిర్మాణం వల్ల సర్వం కోల్పోయిన నిర్వాసితులకు రావాల్సిన పెండింగ్ ప్యాకేజీలు, నష్ట పరిహారాలు, నిర్వాసితుల కాలనీలలో మౌలిక వసతుల, సౌకర్యాలపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా మూడవ మహాసభ డిమాండ్ చేసింది లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేసి సాధించుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించింది గజ్వేల్ పట్టణంలో జరుగుతున్న సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలలో ప్రతినిధుల సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు బండ్ల స్వామి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు సాగు, త్రాగు నీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణాల వలన అనేక గ్రామాలు ముంపునకు గురైనవని ఆ గ్రామాల నిర్వాసితులకు రావలసిన ప్యాకేజీలు,పరిహారాలు, సౌకర్యాల ఏర్పాటు చేయడంలో గతము లోని బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిర్వాసితుల పక్షాన ఏటిగడ్డ కిష్టాపూర్ లో దీక్ష సైతం చేసి మద్దతు ఇచ్చి ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి అతను ముఖ్యమంత్రి అయి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లో నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు నిర్వాసితుల సమస్యలైన వ్యవసాయ భూముల పెండింగ్ పరిహారాలు,ఇండ్లకు, ఇండ్ల ముందు గల స్థల ఆవరణకు సంబంధించిన పరిహారాలు,కుటుంబ సభ్యుల ప్యాకేజీలు, ఇండ్లు, ప్లాట్లు రానివారు,18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల ప్యాకేజీలు,18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు రావలసిన ఓపెన్ ప్లాట్స్ రానివారు,65 సంవత్సరాలు పైబడి ఉన్న వృద్ధులకు ప్యాకేజీ రానివారు,బతుకుదెరువు కోసం ఊరును విడిచి వెళ్లిన వారిని నాన్ లోకల్ అనే పేరు మీద ప్యాకేజీలు రానివారు,కొద్దిమంది నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చిన చెక్కులు చెల్లింపు గాక పోవడంతో అధికారుల చుట్టూ తిరిగితే మళ్లీ తిరిగి ఇస్తామని ఇప్పటి వరకు చెక్కులు రాక ఎదురుచూస్తున్నవారు.

ఇప్పటికే ఇండ్లు,ప్లాట్లు కేటాయించి వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు రాక రిజిస్ట్రేషన్ కాని వారు,కాలనీలో కుటుంబ సభ్యులు చనిపోతే సాంప్రదాయ ప్రకారం దహన సంస్కారాలకు స్మశాన వాటికలు లేక ఇబ్బంది చాల పడుతున్నారు,నిర్వాసితులు గ్రామం ఖాళీ చేసి వచ్చినప్పుడు రవాణా సౌకర్యాల కోసం ప్రతి కుటుంబానికి 50వేల రూపాయలు ఇస్తామని చెప్పి కొద్ది మందికి 30 వేల రూపాయలు మాత్రమే ఇచ్చినారు రానివారు ఎదురుచూస్తున్నారు,అప్పటి ప్రభుత్వ నిర్బంధకాండలను వ్యతిరేకించి న్యాయం కోసం కోర్టు ద్వారా పరిష్కారము కోసం కోర్టులను ఆశ్రయించిన నిర్వాసితులు న్యాయం కోసం ఎదురుచూస్తున్న వారు ఉన్నారని వీరందరికీ వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని న్యాయం చేయాలని అన్నారు ఇవే గాక కాలనీలోని ప్రధాన రహదారుల మరమ్మత్తులు, డ్రైనేజీ, విద్యుత్, మంచినీటి సౌకర్యాల ఏర్పాటు సరైన విధంగా లేక ఇబ్బంది పడుతున్నారని,నిర్వాసిత కుటుంబాలలోని యువతి,యువకులకు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారని వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఆర్థిక సహాయం అందించాలని కోరినారు.

నిర్వాసితులకు అత్యవసర సమయంలో అనారోగ్య బారిన పడితే వైద్యం చేయించుకోవడానికి ఆస్పత్రులు లేక ఇబ్బందులు పడుతున్నారని వారికోసం ఆస్పత్రులు నిర్మించాలని,నిర్వాసిత కాలనీలోని ప్రజలకు ప్రత్యేక జీవో ద్వారా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి. నిర్వాసిత కాలనీలోని మహిళలకు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రతి మహిళకు 20 లక్షల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని,గజ్వేల్ ప్రాంతంలో ఉన్న ముంపు గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయకుండా ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తిస్తూ జీవో జారీ చేసి నిధులు మంజూరు చేయాలని ఈ డిమాండ్లను వీలైనంత త్వరగా అధికారులు చర్యలు తీసుకొని పరిష్కరించాలని లేని పక్షంలో నిర్వాసితులతో కలిసి పోరాటం చేసి సాధించుకుంటామని హెచ్చరించినారు.

# పరకాల పట్టణాన్ని సుందరీకరణ చేస్తా..

■ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**జయభేరి, పరకాల, డిసెంబర్ 02:**

అస్తవ్యస్తంగా ఉన్న పరకాల పట్టణాన్ని సుందరీకరణం చేసి అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతోపాటు ప్రజలు సామాజిక బాధ్యతగా సహకరించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం పరకాల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలనప్రజా విజయోత్సవాలలో భాగంగా 10, 21వ వార్డులో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పర్యటించారు. వడ్డెర కాలనీ, మమతా నగర్, బస్ డిపో పక్క వీధి, శ్రీనివాస కాలనీ, బంధం చెరువు రోడ్డు, మాదారం కాలనీ, విజయపాల్ రెడ్డి కాలనీ, నటరాజ్ థియేటర్ కాలనీ, ఆదర్శ కాలనీ తదితర ప్రాంతాలను ఎమ్మెల్యే పర్యటించారు. అనంతరం ప్రజల నుండి వచ్చే వనతులను స్వీకరించి, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి పరిష్కరించాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం పరకాల పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులను దశలవారీగా తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. పట్టణంలో మొత్తం రోడ్లుడ్రైనేజీ, నీటి సరఫరా కి సంబంధించి సర్వే చేయించామని, ఆ రిపోర్టు ప్రకారం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా 15 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. పట్టణంలో అభివృద్ధి పనులకు సంబంధించి డిపిఆర్ ను తయారు చేయడం జరిగిందని,0 కరెంటు బిల్లులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. ఖాళీ స్థలంలో ఉన్న చెత్తచెదారం స్థలాలను గుర్తించి వారికి నోటీసులు ఇచ్చి, తొలగించాలని అలాగే బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. గత ప్రభుత్వ పాలకులు ప్రజల కోసం కాకుండా తన కాంట్రాక్టు ల కోసం అభివృద్ధి పనులు చేశారని, గత ప్రభుత్వ పాలకుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.





రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో పెట్టి ప్రజలకు వివరించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో ఏడు లక్షల కోట్ల అప్పు ఉన్న సంగతి ఏ సందర్భంలో కూడా తెలియజేయలేదు అన్నారు. పట్టణంలో పనిచేయని సిసి కెమెరాలను 15 రోజుల్లో రిపేర్ చేయించాలని, ఇండ్ల పై నుండి వెళ్ళే 11 కెవి లైను కు మార్చి తర్వాత షిఫ్ట్ కి ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఆదర్శనగర్ పేరుకి మాత్రమేనని అభివృద్ధి మాత్రం ఏమాత్రం జరగలేదని, పార్టీలకు అతీతంగా వార్డులకు సమానంగా నిధులను మంజూరు చేస్తానని అన్నారు. ఆదర్శనగర్ కాలనీ బోర్డు ఏర్పాటు చేయాలని వార్డులలో ఉన్న డ్రైనేజీ ల్లో ఫాగింగ్, బ్లీచింగ్, ఆయిల్ సాగించేయాలని మున్సిపల్ సిబ్బందికి తెలిపారు. పట్టణంలో అన్ని వార్డులకు కలిపి పెద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని, దీనికి సంబంధించి ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు.

అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా పనిచేసి ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించేలా దృష్టి సాధించాలన్నారు. నాన్ లేఔట్ ప్లాట్ లలో ఇల్లు కట్టరాదని, లే అవుట్ లేకుండా ప్లాట్లు కొనరాదు, అమ్మ రాదు అని, ప్లాట్లు చేసిన వారికి నోటీసులు ఇవ్వాలని సైడ్ డ్రైన్లో ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ లను పక్కకు మార్చాలని తెలిపారు. బంధం రోడ్డులోని పైపులైన్ కల్వర్టును క్లియర్ చేయాలని, మూసేసిన వారికి నోటీసులు అందజేసి వారిపై తగు చర్యలు చేపట్టాలన్నారు. బంధం రోడ్డులో జెసిబి పెట్టి ట్రాక్టర్లతో చెత్తను తీసివేయాలన్నారు. పివిఆర్ నుండి బంధం రోడ్డు వరకు బిటి రోడ్డు పనులకు డిపిఆర్ తయారు చేయాలని, దామరచెరువు మత్తడి, కల్వర్టు కి రీడిజైన్ చేయాలన్నారు. హనుమాన్ విగ్రహం వద్ద విద్యుత్ ఏర్పాటుకు ప్రతిపాదనను పంపాలని, వాకర్స్ కి అనుగుణంగా పాత్ వే ఏర్పాటుకు ప్రపోజల్ పంపించాలన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో వర్షపు నీరు నిలవకుండా, బురదమయం కాకుండా పనులు చేపట్టాలని, హోటల్స్, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో దరఖాస్తులు స్వీకరించి గ్రామసభలు ఏర్పాటుచేసి గ్రామాలలో ఉన్న వారికి ప్రియారిటి ప్రకారం ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.



# నర్సుకు ఫైబ్రాయిడ్ సర్జరీతో ఊరట

■ ఫైబ్రాయిడ్ సర్జరీ విజయవంతంగా పూర్తిచేసిన కేర్ హాస్పిటల్ వైద్యులు

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 02:**

అత్యంత భారీ పరిమాణంలో ఉన్న 52 ఫైబ్రాయిడ్‌తో కెనడియన్కు చెందిన ఓ నర్సు (42)కు కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ వైద్యులు డాక్టర్ ప్రభ అగర్వాల్ వైద్య బృందం ఆధ్వర్యంలో క్లిష్టమయిన సర్జరీతో ఊరట కల్పించారు. కెనడాకు చెందిన ఆ మహిళ.. కొద్దిగా తిన్నా కడుపు నిండిపోయినట్టుగా అనిపించడం, మూత్ర విసర్జన నెమ్మదించడం లాంటి సమస్యలతో 3 నెలల నుంచి బాధపడుతున్నది. "MRI స్కాన్‌ల ఆధారంగా సోఫియాకు ఏడు ఫైబ్రాయిడ్లు ఉన్నట్లు నిర్ధారణ అయింది, ఆమె కడుపులో పలు పరిమాణంలో ఉన్న ఫైబ్రాయిడ్ కేర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రభ అగర్వాల్ గుర్తించారు. వివలోకి వెళితే "శస్త్రచికిత్స ఊహించని సవాళ్లను ఎదురుకోనట్లు కేర్ హాస్పిటల్ హైటెక్ సిటీలోని గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రభా అగర్వాల్ తెలిపారు. "MRI స్కాన్‌ల ఆధారంగా సోఫియాకు ఏడు ఫైబ్రాయిడ్లు ఉన్నట్లు నిర్ధారణ అయింది, కానీ శస్త్రచికిత్స సమయంలో, బృందం ఊహించని సమస్యను కనుగొంది. ఆపరేషన్ చేస్తున్నప్పుడు ఫైబ్రాయిడ్లు 'ద్రాక్ష గుత్తి'లా కనిపించడం ప్రారంభించాయి. మొత్తంగా, మేము ఆమె గర్భాశయాన్ని కాపాడుతూ 52 ఫైబ్రాయిడ్లను తొలగించమని ఆమె సంతానోత్పత్తి చెక్కుచెదరకుండా ఉండేలా చూశామని ఇది చాలా క్లిష్టమైన ప్రక్రియ, మరియు ఫలితంతో మేము ఆశ్చర్యపోయామమని డాక్టర్ ప్రభా అగర్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభా అగర్వాల్ మాట్లాడుతూ.. డాక్టర్ ప్రియాంక అనస్థీషియా నైపుణ్యంతో కూడిన శస్త్ర చికిత్స నిర్వహణ మరియు మొత్తం వైద్య బృందం యొక్క అచంచలమైన అంకితభావంతో సంక్లిష్ట ప్రక్రియకు మద్దతు లభించిందిని, శస్త్రచికిత్స విజయవంతమయ్యేలా చేయడంలో వారి పాత్ర కీలకమని డాక్టర్ అగర్వాల్ తెలిపారు. సోఫియా తనకు కొత్త జీవితాన్ని అందించినందుకు, భవిష్యత్తులో కుటుంబాన్ని ప్రారంభించే అవకాశాన్ని కల్పించినందుకు కేర్ హాస్పిటల్స్ బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ నీలేష్ గుప్త మాట్లాడుతూ ఇటువంటి క్లిష్టమయిన శస్త్రచికిత్సలు కేర్ హాస్పిటల్స్ వైద్య నైపుణ్యం మరియు రోగికేంద్రీకృత సంరక్షణ పట్ల నిబద్ధతను నొక్కి చెబుతుంది. అత్యాధునిక సౌకర్యాలు మరియు ప్రత్యేక నిపుణుల బృందంతో, ఆసుపత్రి అధునాతన స్త్రీ జననేంద్రియ సంరక్షణలో బెంచ్‌మార్క్‌లను సెట్ చేస్తూనే ఉంటుందని తెలిపారు.



# కుడా అభివృద్ధి పై సమీక్షా సమావేశం

■ కుడా చైర్మన్ ఇనుగాల

**జయభేరి, హన్మకొండ, డిసెంబర్ 02:**



గ్రేటర్ వరంగల్ మహానగర అభివృద్ధిలో భాగంగా సోమవారం కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సమావేశ మందిరంలో భద్రఖాళీ చెరువు పూడికతీత, రోడ్డు వేడెల్పు, పార్కింగ్, వెజ్, నాన్ వెజ్ మార్కెట్, రెండు పడకల ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య , కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే ,నగర్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో భద్రఖాళీ చెరువు పూడికతీత పనులలో వేగవంతం చేయాలని, వచ్చే వర్షాకాలం నాటికి చెరువు నీటితో ఉండేలా పనులను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. పూడికలో వస్తున్న మట్టి వ్యవసాయ అదారిత రైతులకు అందించేలా చూడాలని కోరారు. చెరువు పునరుద్ధరణ పనులలో నిధుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.

నగరంలో రవాణా పెరుగుతున్న దృష్ట్యా ప్రధానంగా 5 ప్రధాన రోడ్డులను విస్తరణ చేయాలనీ చర్చించారు అందులో భాగంగా సీపీఓ కార్యాలయం నుంచి ఎంజీఎం రోడ్డు, హనుమాన్ దేవాలయం నుండి అలంకార్ జంక్షన్ రోడ్డు, కాంగ్రెస్ భవన్ నుంచి కేయూసీ రోడ్డు, అంబేద్కర్ జంక్షన్ నుంచి ఎన్జీవోస్ కాలనీ వరకు రోడ్డు, కాజీపేట జంక్షన్ నుంచి సోమిడి వరకు రోడ్డు విస్తరణ చేపట్టాలని అందుకు అంగుణమైన ప్రణాళికలు సిద్ధం చేయాలనీ తీర్మానించడం జరిగింది.

పైలట్ ప్రాజెక్ట్ క్రింద తోలుత ఎం జి ఎం నుంచి పోలీస్ హెడ్ క్వార్టర్ వరకు గల రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించడానికి ప్రణాళికా రూపొందించాలని సూచించారు. నగర సమగ్రభివృద్ధి దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ కి అనుగుణంగా చర్యలు ఉండాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ అంతరాయలకు ప్రధానంగా మారిన చిరు వ్యాపారుల సముదయాలను ఎకికృతం చేయాలనే ఉద్దేశ్యంతో రూ. 9.40కోట్లతో వెజ్ నాన్ వెజ్ మార్కెట్లను అభివృద్ధి చేసిన తరుణంలో ప్రధానకూడళ్ళ వద్ద ఉన్న పండ్ల,పూల, కూరగాయల, మాసం వ్యారులను సమికృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్లలో వ్యాపారం చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకి ఆదేశాలు జారీ చేశారు.

**సంక్రాంతికి రెండు పడకల ఇల్లు..**
**పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిర్మించిన రెండు పడకల ఇళ్లను సంక్రాంతి పండుగకు అందించేలా సమయత్తం కావాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అందుకుగాను నియోజకవర్గంలో ఉన్న 26 డివిజన్ లకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి నివేదికలు అందజేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్, ఇరిగేషన్, కుడా, ఎం&బి శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

■ మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

**జయభేరి, పరవాడ :**



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆరు నెలల కాలంలోనే 15 వేల కోట్లుకు పైగా విద్యుత్ భారాన్ని ప్రజల మోపిందని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆరోపించారు. ఆదివారం పెందుర్తి మండలం రాంపురం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల ముందు ప్రచారం అధికారంలోకి రాగానే మాట తప్పిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం రావడంతోనే బాదుడే బాదుడు ఆరు నెలల్లోనే రెండుసార్లు విద్యుత్ ఛార్జీల మోత ప్రజలపై మొత్తం రూ.15 వేల కోట్ల ఛార్జీల భారం ప్రజల నడ్డి విరుస్తున్నారని చంద్రబాబు ప్రభుత్వం. బాబు ష్యూరిటీ బాదుడు గ్యారెంటీ అనడమే కరెక్ట్ అని,కూటమి ప్రభుత్వం ఏర్పాటై 6 నెలలు గడవక ముందే రెండోసారి కరెంట్ వాతలు పెట్టడానికి చంద్రబాబు సిద్ధమయ్యారని ఐదేళ్ల పాటు కరెంట్ చార్జీలు పెంచనని ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు హామీని తుంగలో తొక్కారని అధికారంలోకి రాగానే బాదుడే బాదుడు అంటూ ఆరోపించారని ఇప్పటికే దారుణంగా మండుతున్న నిత్యావసరాల ధరలు. పప్పు, ఉప్పు మొదలు వంటనూనె వరకు ధరలమోత.

ఇంకా స్కూల్ ఫీజులమోత. ఈ పరిస్థితుల్లో విద్యుత్ ఛార్జీల భారం. దీంతో సామాన్యుల నడ్డి విరుగుతున్న వైనం. ఇదీ కూటమి ప్రభుత్వ పనితీరని ఇప్పటికే ఒకసారి దీపావళి సందర్భంగా రూ.6 వేల కోట్ల కరెంట్ ఛార్జీలు వడ్డించిన చంద్రబాబు మరోసారి రూ. 9 వేల కోట్ల మేర ఛార్జీల పెంపునకు సిద్ధమయ్యారని అలా ఈ ఆరు నెలల్లోనే రూ.15 వేల కోట్ల భారాన్ని విద్యుత్ ఛార్జీల రూపంలో మోపుతున్నారని దీని వల్ల ఒక్కో యూనిట్‌పై రూ.2.19 ఛార్జీ పెరుగుతోంది అని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేయాలనుకున్న ప్రతిసారీ చంద్రబాబు వైయస్సార్‌సీపీ మీద, జగన్ మీద నిందలు మోపుతున్నారని నిజానికి రాష్ట్రం విద్యుత్ సంక్షోభంలో మునిగిపోవడానికి అసలు కారణం చంద్రబాబే అని., 2014-19 మధ్య కమీషన్ల కోసం ఆయన అవినీతికి పాల్పడుతూ చేసుకున్న ఒప్పందాలే రాష్ట్రాన్ని ముంచేశాయి అని, ప్రజలను మోసం చేయడంలో బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు నాయుడు, ఐదేళ్లు కరెంట్ ఛార్జీలు పెంచను, ట్రూఅప్ ఛార్జీలు ఎత్తేస్తానని ఎన్నికల్లో చెప్పిన చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగం మీద శ్వేతపత్రం విడుదల చేసిన సందర్భంలోనూ పచ్చి అబద్ధాలు మాట్లాడారు అని మండిపడ్డారు.

తన మార్కు నయవంచనతో ప్రజలకిచ్చిన హామీలకు తూట్లు పొడిచి మోసం చేయడమే కాకుండా మరింత భారం మోపుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అని ప్రచారం చేశాడు అని వాస్తవం చూస్తుంటే బాబు ష్యూరిటీ బాదుడు గ్యారెంటీ అని అర్థమైంది అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం హయాంతో పోలిస్తే ఇప్పుడు పప్పు, ఉప్పు మొదలు వంట నూనెల వరకు నిత్యావసరాల ధరలు మండుతున్నాయని స్కూల్ ఫీజులు పెరిగాయని మద్యం విచ్చలవిడిగా ఏరులై పారుతోందని పేరుకే ఉచిత ఇసుక గతంలో కంటే ఎక్కువ ధర అవ్వుతుందని గాడి తప్పిన పాలనతో రాష్ట్ర ప్రజలు ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో మరోసారి విద్యుత్ ఛార్జీల మోత ఏ మాత్రం సరికాదని కాబట్టి వెంటనే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించాలని మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ డిమాండ్ చేశారు.



# ఎయిడ్స్ డే సందర్భంగా ఎన్.టి.పి.సి హెల్ప్‌ఏజ్ ఇండియా అవగాహన సదస్సు

■ వెన్నలపాలెంలో ఏన్టీపీసీ సింహాద్రి - వైద్య సేవలు

**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలంలో వెన్నెల పాలెం, సోమునాయుడుపాలెం రావాడ గ్రామాలలో ఎయిడ్స్ డే డిసెంబర్ 1 వ తేదీ జరుపుకోవడం జరిగింది. ఎన్టీపీసీ సింహాద్రి మొబైల్ హెల్త్ కేర్ యూనిట్ డాక్టర్ ఎయిడ్స్ ఏవిధము గా వస్తుంది దాని నివారణ మార్గాలు డాక్టర్ డి.ప్రశాంత్ ప్రణీత్ కుమార్ తెలియజేశారు. ఎన్టీపీసీ సింహాద్రి వారు సామాజిక భాద్యత కార్యక్రమంలో భాగంగా అందిస్తున్న అతున్యాతం మైన మరియు ఎంతో విలువలు తో కూడిన పూర్తిగా ఉచిత వైద్య సేవలు (మొబైల్ వెన్ సర్వీస్) ద్వారా ప్రతీ వారం అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో ఎన్. టి.పి.సి సింహాద్రి వారి సహకారం తో హెల్పజ్ ఇండియా వారి ద్వారా గత నాలుగు (2020 2024 ) సంత్సరాలు గా ఎన్. టి.పి.సి సింహాద్రి చుట్టూ ప్రక్కల గల గ్రామీణ పరిసరప్రాంతాలలో ఉన్న మొత్తము 29 గ్రామము ల్లో పూర్తిగా ఉచిత వైద్య సేవలు (మొబైల్ వెన్ సర్వీస్) ప్రతీ వారం పేద , మధ్య తరగతి, వెనకబడిన మరియు ఆర్థికంగాను సామాజికం గాను, ఒంటరి గా, నిర్లక్ష్యమ్ కాబడిన వయోర్థులులకు అన్ని వర్గాలు వారికీ బి.పి, మధుమేహం , కీళ్ల నొప్పులు , గ్యాస్ట్రిక్ , థైరోడ్, మూర్చ , శర్మ వ్యాధిలకు మరియు అనేక ఇతర సాధారణ వైద్య సేవలును ఈ యొక్క మొబైల్ హెల్త్ కేర్ యూనిట్ ద్వారా అందిచటం జరుగుతుంది అని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో వెన్నెలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసి రావు, మాజీ ఎంపీటీసీ పైల సన్యాసి రావు, పి.వి. నర్సింహా రావు , జనసేన కమ్యూనిటీ లీడర్ వెన్నెల ఈశ్వర్ రావు , వార్డ్ మెంబెర్ మరియు గ్రామ పెద్దలు బి. నాయుడు, పి.ప్రసాద్ మొబైల్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలన గాలికొదిలేసి.. నేరపూరిత నిర్లక్ష్యం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం సోమవారం గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా కొండబిమనపల్లి బీసీ బాలుర గురుకుల పాఠశాల, మైనార్టీ బాలుర గురుకులను, దేవరకొండ పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను బిఆర్ఎస్వీ ఆద్వర్యం సందర్శించం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మరణించడం జరిగింది అని తెలిపారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి అని అన్నారు.విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదు అని అన్నారు.శీతాకాలం ప్రారంభం అయిన నేటికీ విద్యార్థులకు అందించని దుపట్లు అని తక్షణమే అందించాలని కోరారు.రాష్ట్రంలో 934 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి అయ్యారు అని తెలిపారు.సంవత్సరం నుండి తెలంగాణలో విద్యా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు లేరు అని అన్నారు.రాష్ట్రంలో గురుకుల విద్యావ్యవస్థ కుప్పకూలింది అని అన్నారు.కేసీఆర్ హయాంలో గురుకుల విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది అని గుర్తు చేశారు.రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ధ్వంసం అయింది అని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గురుకులాల వ్యవస్థను నీరు గారుస్తున్నారు అని అన్నారు.గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ విద్యార్థులు ఎక్కువగా చదువుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అద్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శిలు బొమ్మనబోయిన నాగార్జున,కట్ట శ్రీను, మిథున్,బిఆర్ఎస్వీ దేవరకొండ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, యువజన విభాగం పట్టణ అధ్యక్షులు పొట్ట మదు,వింజమూరి వెంకటేష్, గుండాల వెంకట్ , జమీర్ బాబా,శ్రీను నాయక్, అభి తదితరులు ఉన్నారు.



# కార్తీక మాసపు అభిషేకములు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మార్కెట్ యార్డ్ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈరోజు కార్తీక మాసపు అభిషేకంలు ఆలయ కమిటీ వారు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సుప్రభాతం కార్తీక పురాణం (31 రోజులు) సంకల్పం, భక్తుల గోత్రనామముల స్వామికి విన్నవించుట, అభిషేకం, భగవద్గీత పారాయణం, ఆకాశదీపం, ఆంజనేయస్వామికి కార్తీక పూజ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సురభి కృష్ణమూర్తి అయ్య గారు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఆలయం అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, కార్యదర్శి కర్నాటి పురుషోత్తం, కోశాధికారి దామర శ్రీనివాస్ శీల వెంకయ్య, ఇమ్మడి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# సిల్క్‌స్మిత బయోపిక్

స్వర్గీయ నటి, ప్రఖ్యాత నాట్యతార సిల్క్‌స్మిత బయోపిక్ తెరకెక్కించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. 'సిల్క్‌స్మిత – క్వీన్ ఆఫ్ ది సౌత్' అనేది టైటిల్. STRI సినిమాస్ పతాకంపై ఎస్. బి. విజయ్ అమృతరాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జయరామ్ శంకరన్ దర్శకుడు. ఈ అఫీషియల్ బయోపిక్‌లో సిల్క్‌స్మితగా చంద్రిక రవి కనిపించనున్నారు. సిల్క్‌స్మిత పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటనతో పాటు ఓ ప్రత్యేకమైన వీడియోను మేకర్స్ విడుదల చేశారు. బాలీవుడ్ 'డర్టీ పిక్చర్' చిత్రం సిల్క్‌స్మిత బయోపిక్‌గా అప్పట్లో ప్రచారం జరిగింది. ఆమె జీవితానికి సంబంధించిన కొన్ని అంశాలను ఆ సినిమాలో పొందుపరిచడంతో సినిమాపై మంచి హైప్ ఏర్పడి భారీ విజయాన్ని అందుకుంది. ఇప్పుడు రాబోతున్న 'సిల్క్‌స్మిత – క్వీన్ ఆఫ్ ది సౌత్' చిత్రం సిల్క్ స్మిత అధిరారిక బయోపిక్ కావడం గమనార్హం. వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ సినిమా షూటింగ్ మొదలుకానుంది.



# నేను చేసిన అతిపెద్ద తప్పు అదే..

హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ రీసెంట్‌గా గాయపడిన విషయం తెలిసిందే. అయితే.. ఆమె గాయానికి గల కారణం మాత్రం ఎవరికీ తెలీదు. రీసెంట్‌గా ఈ విషయంపై రకుల్ స్పందించింది. తానెందుకు గాయపడిందో ఓ ఇంటర్వ్యూలో వివరంగా చెప్పింది. 'అది అక్టోబర్ 5. ఎప్పట్లాగే ఉదయం జిమ్‌కి వెళ్లాను. 80 కేజీలు లిఫ్ట్ చేశాను. ఉన్నట్టుండి వెన్నులో నొప్పి మొదలైంది. జిమ్‌లో ఇలాంటి నొప్పులు సహజం. అందుకే పట్టించుకోలేదు. ఇంటికెళ్లి, రెడీ అయ్యి షూటింగ్‌కి వెళ్లిపోయాను. నేను చేసిన అతిపెద్ద తప్పు అదే. షూటింగ్ ముగించుకొని రాత్రి ఇంటికి వచ్చాక, నొప్పి అధికమైంది. వంగలేకపోయాను. చివరకు దుస్తులు కూడా మార్చుకోలేకపోయాను. జిమ్‌కి వెళ్లడం ఆపితే తగ్గిపోతుందిలే అనుకొని నాలుగురోజులు జిమ్‌కి గ్యాప్ ఇచ్చాను. నాలుగోరోజు నడుము కింద భాగం మొద్దుబారిపోయింది. బీపీ కూడా డౌన్ అయ్యింది. ఉన్నట్టుండి స్పృహ కోల్పోయాను. ఇంట్లో వాళ్లు హుటాహుటిన హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. నేను ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే.. జిమ్ చేసేవాళ్లు వెన్ను నొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు. అది లైఫ్‌నే ప్రమాదంలో పడేసే ఛాన్సుంది. ఏదేమైనా ప్రస్తుతమైతే నా ఆరోగ్యం కుదుటపడింది. నేను బాగానే ఉన్నాను' అంటూ చెప్పుకొచ్చింది రకుల్.



## సారంగపాణి జాతకం సినిమాలో

# సంచారి సంచారి



మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన సినిమా 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించారు. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' విజయాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న మూడో చిత్రమిది. డిసెంబర్ 20న థియేటర్లలోకి వస్తుందీ సినిమా. టైటిల్ సాంగ్ 'సారంగో సారంగో...' కొన్ని రోజుల క్రితం విడుదలైంది. రెండో పాట 'సంచారి... సంచారి...'ని ఈ రోజు విడుదల చేశారు.

'సంచారి సంచారి... ఎటువైపో నీ దారి
చిరునామా లేని లేఖలా... చెలి కాటుక చీకటి రేఖలా'

అంటూ సాగిన ఈ గీతాన్ని 'సరస్వతీపుత్ర' రామజోగయ్య శాస్త్రి రాశారు. వివేక్ సాగర్ స్వరపరిచిన అందమైన బాణీకి సంజిత్ హెగ్డే గాత్రం తోడు కావడంతో పాటలో విరహ వేదన అందంగా ఆవిష్కృతం అయ్యింది.

'సంచారి సంచారి...' పాట గురించి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ... ''ఎటువంటి కథలోనైనా భావోద్వేగం లేకపోతే ఆ కథకు పరిపూర్ణత ఉండదు, 'సారంగపాణి జాతకం' లాంటి పూర్తి నిడివి హాస్యరస చిత్రంలో కూడా! ముఖ్యంగా 'సారంగపాణి జాతకం' సినిమాలో ప్రధానమైన అంశం ప్రేమ. తాను ప్రాణంగా ప్రేమించిన అమ్మాయికి, తన నమ్మకానికి మధ్య నలిగిపోయిన వ్యక్తి కథే 'సారంగపాణి జాతకం'. 'సంచారి' అనే పాట తన నమ్మకం వల్ల తాను ప్రాణంగా ప్రేమించే అమ్మాయిని కోల్పోయే సందర్భంలో వస్తుంది. కొంత విరహ వేదన, కొంత ఆ అమ్మాయిని కోల్పోతాననే తపన వేదన మేళవించిన గీతమిది. ద్వితీయార్థంలో కీలకమైన సందర్భంలో వచ్చిన తర్వాత కథ గమనాన్ని మారుస్తుంది. అమ్మాయిని పొందాలనే అతని కోరికను బలంగా మార్చి, ఆఖరి ఆటంకాన్ని ఎదుర్కోవడానికి ప్రేరేపిస్తుంది. ఈ పాటకు కథలో మంచి ప్రాముఖ్యం ఉంటుంది. నాకు చాలా చాలా ఇష్టమైన పాటల్లో ఇదొకటి. సంజీత్ హెగ్డే అద్భుతంగా పాడిన పాట. రామజోగయ్య శాస్త్రి గారు ఎంత బాగా రాస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సంగీత దర్శకుడు వివేక్ సాగర్ శైలి గుర్తొచ్చే పాట ఇది. మా సినిమాలో ఉన్నవే నాలుగు పాటలు. అందులో ఈ 'సంచారి...' చిన్న పాట, చాలా అందమైన పాట. కథా గమనాన్ని నిర్దేశించే పాట. అదే సమయంలో సారంగపాణి మానసిక స్థితిని ఒకవైపు ప్రకటిస్తూ... మరోవైపు ప్రియురాలి పట్ల ప్రేమ, విరహ వేదన ఆవిష్కరిస్తుంది. సినిమాలో వన్నాఫ్ ది హైలైట్స్. విజువల్, ఎమోషనల్ పరంగానూ బావుంటుంది. ప్రియదర్శి, రూప నటన కూడా బావుంటుంది. నాకు ఇష్టమైన పాట ప్రేక్షకులకు కూడా దగ్గర అవుతుందని నమ్ముతున్నాను'' అని అన్నారు. ప్రియదర్శి పులికొండ, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ సినిమాలో నరేష్ విజయకృష్ణ, తనికెళ్ళ భరణి, శ్రీనివాస్ అవసరాల, 'వెన్నెల' కిశోర్, 'వైవా' హర్ష, శివన్నారాయణ, అశోక్ కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి, కె.ఎల్.కె, మణి, 'ఐమ్యాక్స్' వెంకట్ ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి మేకప్ చీఫ్: ఆర్.కె వ్యామజాల, కాస్ట్యూమ్ చీఫ్: ఎన్. మనోజ్ కుమార్, కాస్ట్యూమ్ డిజైనర్స్: రాజేష్ కామర్సు అశ్విన్, మార్కెటింగ్: టాక్ స్కూప్, పీఆర్వో: పులగం చిన్నారాయణ, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్: కె. రామాంజనేయులు (అంజి బాబు) పి రషీద్ అహ్మద్ ఖాన్, కో డైరెక్టర్: కోట సురేష్ కుమార్, పాటలు: రామ జోగయ్య శాస్త్రి, స్టంట్స్: వెంకట్ వెంకటేష్, ప్రొడక్షన్ డిజైనర్: రవీందర్, ఎడిటర్: మార్తాండ్ కె. వెంకటేష్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: పీజీ విందా, సంగీతం: వివేక్ సాగర్, లైన్ ప్రొడ్యూసర్: విద్య శివలెంక, సహ నిర్మాత: చింతా గోపాలకృష్ణా రెడ్డి, నిర్మాత: శివలెంక కృష్ణప్రసాద్, రచన దర్శకత్వం: మోహనకృష్ణ ఇంద్రగంటి

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com